# దగాపడ్డ తమ్ముళ్ళు

దేవరకొండ మురళి



"ఏం తీసుకుంటావు ?"

"కాఫీ చాలు."

"బ్రతికించావు." నవ్వి అన్నాడు రాజారావు. "నిరుద్యోగి అయిన పోస్ట్ గ్రాడ్యుయేట్ దగ్గర కాఫీకి సరిపడే కంటె ఎక్కువ డబ్బులుండవు"

వసుధ నవ్వలేదు.

సర్వరుకి రెండు కాఫీ చెప్పాడు. సర్వరు వెళ్లిపోయాడు.

రాజారావుకి ఎక్కడ మొదలు పెట్టాలో తెలియలేదు. చేతివేళ్లు చూసుకుంటూ అన్నాడు. "పరీక్షలనుకుంటాను. బాగా ుపుతున్నావా ?"

ఁవుతాను"

ుగి రాజారావే అన్నాడు నెమ్మదిగా ుగురించి ఇంట్లో ఏమనుకుంటున్నారు?"

"ఏమీ అనుకోవటం లేదు" టక్కున వచ్చింది జవాబు "మా నాన్నగారు నాకు వేరే సంబంధాలు చూస్తున్నారు."

"రెండు నెలల్లో ముహూర్తాలు అయిపోతాయిట. ఈలోపలే చేసెయ్యాలని పట్టుదలగా ఉన్నారు."

రాజారావేం మాట్లాడలేదు.

"మీ దగ్గర్నుంచి ఏ కబురూ లేకపోతే వీవరు మటుకేం చేస్తారు?" ఈ మాటలని రాజారావుకేసి చూసింది. చిరునవ్వుతో చేతులు కట్టుకుని, తనవంకే సూటిగా చూస్తున్నాడు.

కోపం వచ్చింది వసుధకి. తన మాటలకే కాబోలు అంతసంతోషం !

"ఏం చెయ్యమంటావు వసుధా?" కుర్చీలో జారగిల బడి కూర్చున్న మనిషిలేచి నిటారుగా అవుతూ అన్నాడు. "పెళ్లి చేసుకోవటానికి ముఖ్యమయిన అర్హత మంచి ఉద్యోగం. చేసుకున్న తరువాత ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడకూడదు."

"ఒప్పుకున్నాను" అంది కొంచెం చల్లబడి.

"కాబట్టి ముందా అర్హత సంపాదించుకోవాలి నేను. తర్వాతే పెళ్లి."

"ఆమాటే చెప్పవచ్చుకదా, నాన్నగారికి?"

"నాకు మంచి వుద్యోగం దొరికేదాకా నీ పెళ్లి ఆపమని అడిగే అధికారం నాకు లేదని పించింది."

"అధికారం!" వసుధ గొంతు వణికింది. "మరి, ఏ అధికారంతో ఇప్పుడు కబురుచేసి నాతో మాట్లాడుతున్నారు ?"

"అధికారంతో కాదు. మనం ఇలా మాట్లాడుకోవటం కొత్తకాదు. కాబట్టి అధికారంకాక మరేదైనా, నువ్వు ఉందనుకుంటే ఉంది. లేదనుకుంటే లేదు."

విసురుగా లేచింది. "నేను వెడ్తాను."

"అరెరే, ఏమిటిది? కూర్చో! ప్లీజ్!" కంగారుగా ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"వదలండి" ఆమె కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి.

"దయచేసి కూర్చో! ఎవరైనా చూస్తే బావుండదు. ప్లీజ్" ఆమె చెయ్యి వదిలేసాడు.

అప్పటికే లోపల చెదురుగా కూర్చునిఉన్న వాళ్లు వీళ్లకేసి చూస్తున్నారు.

తల వంచుకుని కూర్చుంది. ముఖం కందిపోయి వుంది.

సర్వరువచ్చి కాఫీకప్పులు మంచి నీళ్ల గ్లాసులు బల్లమీద ఉంచి వెళ్లిపోయాడు.

"తీసుకో" అన్నాడు తనో కప్పు తీసుకుంటూ.

మౌనంగా కప్పు అందుకుంది.

"ముందు మంచినీళ్లు తాగు" అన్నాడు

నవ్వుతూ.

"అఖ్కర్లేదు. థాంక్స్" అంది.

"ఐయాం సారీ వసుధా. నాకు ఎలా మాట్లాడాలో బొత్తిగా తెలీదు. ఆ సంగతి తెలిసికూడా ఎందుకంత కోపం తెచ్చు కుంటావు ?"

"నన్నేడిపించటం ఒక్కటే తెలుసు మీకు" అంది కళ్లు తుడుచుకుని. అతను కుడిచెయ్యి టేబుల్ మీద ఆన్చే వుంచాడు — తను మళ్లీ లేస్తే పట్టుకోటానికా అన్నట్టు. అదిచూసి సిగ్గుపడింది వసుధ.

"నేనసలు చెప్పుదామనుకున్నది చెప్పనే లేదు. ఈ లోపల హడలెత్తించావు నన్ను" అన్నాడు.

"అలాగే చెప్పుదురుగాని ముందు చెయ్యి తియ్యండి బల్లమీద."

"ఓ! అలాగే" అని చెయ్యి వెనక్కి తీసుకుని నవ్వాడు.

"ఇప్పుడు చెప్పండి."

జేబులోంచి కవరు ఒకటి తీసిచ్చాడు ...

కవరు తెరిచి లోపల కాగితాన్ని బయటికి తీసి చదువుకుంది. హైదరాబాద్‌లో ప్రభుత్వ

## దగాపడ్డ తమ్ముళ్ళు

యాజమాన్యంలో నడుస్తున్న పెద్ద పారిశ్రామిక సంస్థ నుంచి వచ్చిన లెటర్ అది. స్టెనోగ్రాఫర్స్ ఖాళీలకి నలుగుర్ని సెలక్ట్ చేసినట్టు వుంది అందులో. సెలక్ట్ అయిన వారిలో రాజారావు పేరుకూడా వుంది. పేరు దగ్గర టిక్ చేసివుంది. లెటర్‌కేసి మెరుస్తున్న కళ్లతో చూస్తూ ఉండిపోయిన వసుధతో అన్నాడు "ఏమిటి ఆలోచిస్తున్నావు ? సమయం మించి పోయిందనా ?"

రాజారావుకేసి చిలిపిగా చూస్తూ మాటకు మాట అప్పచెప్పింది. "మీరు మించిపోయిం దనుకుంటే మించిపోయింది. లేదనుకుంటే లేదు."

* * *

కాలింగ్ బెల్ రెండోసారి మోగి

తలుపు తెరిచిన శంకరం

నిలబడి వున్న శ్రీనివాస్‌ని చూసి త

" రండి. రండి. ఇప్పుడేనా రావటం అన్నాడు.

"ఒంటరిగా రాలేదు బావగారూ" అన్నాడు శ్రీనివాస్ లోపలికి వస్తూ; అప్పుడు చూశాడు శంకరం శ్రీనివాస్ వెనక గోడప్రక్కగా నిలబడివున్న సత్యవతిని.

"శంకరం! లోపలికెళ్లి నీ పని చూసుకో!" ఆఫీసు గదిముందు నిలబడి ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నాడు. విశ్వనాథం.


తండ్రి మాట విని తలవంచుకుని లోపలికి వెళ్లిపోయాడు శంకరం. శ్రీనివాస్ దగ్గరికొచ్చి "కూర్చోవోయ్. ఇంటి దగ్గర్నుంచేనా రావటం ?" అన్నాడు తనో కుర్చీలో కూర్చుంటూ.

" నువ్వు లోపలికి వెళ్ళు చెల్లాయ్ " అన్నాడు శ్రీనివాస్ సూట్‌కేస్ చెల్లెలికిస్తూ.

లిప్తపాటు కాలంలో మామగారి కేసి భయం భయంగా చూసి, సూట్‌కేస్ అందుకుని అడుగులో అడుగువేస్తూ లోపలికి వెళ్లిపోయింది సత్యవతి.

ొ ప్రశ్నల తరువాత సూటిగా వ్యవ దిగాడు విశ్వనాథం. "నగలు తెచ్చారా ?"

నెల రోజుల్లో మీకు మొత్తం డబ్బు ...ము" అన్నాడు సాధ్యమైనంత



వినయంగా.

"మళ్లీ ఇదొక నాటకమా?" కోపంగా లేచి నిల్చున్నాడు విశ్వనాథం.

"కోపం తెచ్చుకోకండి. ఇందులో నాటకం ఏమీ లేదు. నాకు ఉద్యోగం దొరికింది. నేనే మీకు డబ్బు తెచ్చి ఇస్తాను."

చిన్నప్పటి నుంచి ఎందులోను రాజీపడని, ఎవరిచేత, ఆఖరికి కన్నతండ్రిచేత కూడ చిన్న మెత్తుమాట పడటం సహించలేని అన్నయ్య, మామగార్ని బతిమాలుతుంటే, తలుపుచాటు నుంచి కళ్ళ నీళ్ళు తుడుచుకుంది సత్యవతి.

"ఉద్యోగం దొరికిందా? జీతం ఎంత? నాలుగువేలా?" అని వెటకారంగా అడిగాడు విశ్వనాథం.

బలవంతాన కోపం అణచుకున్నాడు శ్రీనివాస్. తప్పదు.

"ఆరువందల దాకా వుంటుంది జీతం. హైదరాబాద్‌లో పెద్ద ఇండస్ట్రీలో సె గ్రాఫర్‌గా సెలక్ట్ చేశారు నన్ను. నిన్నే వ లెటర్" అంటూ చేబులోంచి లెట చూపించాడు.

ముక్కుమీదకు జారివున్న కళ్లజోడులోంచి శ్రీనివాస్ వైపు ఒకసారి అనుమానంగాచూసి, కళ్లజోడు సర్దుకుని లెటర్‌కేసి దృష్టిసారించాడు.

నిజమే. సెలక్ట్ చేసిన నలుగురిలోను శ్రీనివాస్ పేరు ఉంది. పేరు దగ్గరటిక్ చేసి ఉంది.

ఎందుకైనా మంచిదని ఆమూలాగ్రంగా చదవసాగాడు. నుదుట పట్టిన చెమటను, కర్చీఫ్‌తో తుడుచుకుంటూఅన్నాడు శ్రీనివాస్. "నేను ఉద్యోగంలో జేరగానే అప్పు ఇవ్వటానికి మా నాన్నగారి స్నేహితుడొకరు ఒప్పుకున్నారు నెల నెలా కొంత తీర్చేపద్ధతి మీద."

"ఇదేమిటి?" అన్నాడు విశ్వనాథం. "ఇది చదువు" అన్నాడు వేలితో చూపిస్తూ. శ్రీనివాస్ అది చదువుకున్నాడు.

"... నోట్ దిసీజ్ నాట్ ఎపాయింట్ ..."

...!" తేలిగ్గా నవ్వేసి అన్నాడు. ... చేస్తున్న మా ఫ్రెండ్‌కి ఫోన్‌చేసి ...న్నను. ఎపాయింట్‌మెంట్ ఆర్డరు వేరే ఇస్తారు. పదిహేను రోజుల్లో వస్తుందని చెప్పారు."

"మొత్తానికి సాధించావోయ్, ఆలస్యమైనా" అన్నాడు విశ్వనాథం ప్రసన్నంగా. ఆయన బుర్ర నగలడబ్బు గురించి ఆలోచించడం మానేసి ఇప్పుడు కొత్త పథకాలు వేస్తోంది.

"ఇంతకీ నీ వయసెంతన్నావ్?"

"వెళ్లొస్తానండి."

* * *

"ఇంత ఆలస్యం అయిందేం ఇవాళ? డాక్టరుగారు లేరా?" ఇంట్లోకి వచ్చిన పరశురాం నడిగింది తల్లి. ఆమె గొంతు నూతిలోంచి వస్తున్నట్టుగా వుంది. "ఉన్నారు ఆలస్యం అయింది" అని జేబులోంచి మందు పొట్లాలు తీసి ఒకటి తల్లికిచ్చి మిగిలినవి తల గడక్రింద పెట్టాడు. రోజూ వెళ్లే ఆయుర్వేదం డాక్టరింటికే కాకుండా, ఇంగ్లీషు డాక్టరు దగ్గరికి వెళ్లిన సంగతి చెప్పదలుచుకోలేదు.

"కాళ్లు కడుక్కునిరా. అన్నం తిందువు


Telegrams : "SUPER BAZAAR"

Phones Office 75713
S.B. 75313

# విజయకృష్ణ సూపర్ బజార్, విజయవాడ.

## కృష్ణా జిల్లా.

**సరఫరాదార్లము :**

బలహీన వర్గాలవారికి, ప్రభుత్వ హాస్టల్స్‌కు, జైళ్లకు ఆస్పత్రులకు మరియు ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థలకు అన్నిరకముల నిత్యావసర వస్తుసామాగ్రిసరఫరా చేయుచున్నాము.

**డీలర్లు :**

దిగుమతి చేయబడిన మరియు స్వాధీనం చేసుకొన్న విదేశీ వస్తువులకు

| | | |
|---|---|---|
| మాయొక్క మినీ సూపర్ బజారులు | ... | 3 |
| మా డిపోలు | ... | 100 |
| మా సేల్సు కౌంటర్లు | ... | 43 |
| మాయొక్క ఉద్యోగముల సంఖ్య | ... | 245 |
| సూపర్ బజార్ కౌంటర్లు మరియు డిపోలయందు ఖాతాదారుల సగటు సంఖ్య | ... | 10,500 |

| | |
|---|---|
| 1972-73 లో మాయొక్క కొనుగోళ్లు | రు. 149 లక్షలు |
| 1972-73 లో మాయొక్క అమ్మకములు | రు. 154 ,, |
| 1973-74 లో మ యొక్క అమ్మకములు | రు. 322 ,, |
| 1974-75 లో సంవత్సరమునకు 31.10.74 వరకు | రు. 131 ,, |

మీకు కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు దయచేసి విచ్చేయగలరు.


"సేవయే మా లక్ష్యము"


***

అభివృద్ధి చెందుటకు మీ విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నాము.

జి. ధర్మరాజు. బి. ఎ.
మేనేజింగు డైరెక్టరు.

ఎ. ఎస్. తివారి I. A. S,
(ఛైర్మన్)




గాని" అంటూ మంచం మీదనుంచి లేవబోయింది.

"నేను పెట్టుకు తింటాన్లే లేవకు." అని కాళ్లు కడుక్కునివచ్చి పీట వాల్చుకుని కూర్చున్నాడు.

బయట ఎండలో తిరిగి రావటంచేత ఇంటి లోపల అంతా చీకటిగా కన్పిస్తోంది. ఎటు చూసినా చీకటి. కళ్లు నులుముకున్నాడు.

ఇంగ్లీషు డాక్టరు మాటలు చెవులో గింగురు మంటున్నాయి

"పనికిమాలిన వైద్యాలన్నీ చేసి జబ్బుని ముదరబెట్టారు మిస్టర్! సాధ్యమైనంత త్వరలో, ఆమెని శానిటోరియంలో జేర్పించు."

అతి కష్టంమీద అన్నంముద్ద లోపలికి దిగుతోంది.

"నీకేదో ఉత్తరం వచ్చింది చూడు. పెట్టాను అంది తల్లి హీన ఏముంది? మళ్లీ ఏర్రిగెట్ , లేక టెస్ట్‌కి రమ్మనో అయి వుంటుంది అనుకున్నాడు. అన్నం తింటూనే ఎడంచెయ్యి జాపి గూట్లోఉన్న కవరు అందుకుని తెరిచాడు

అంతే! "అమ్మా!" అని గావుకేక పెట్టాడు కంచం ముందునించి లేచిపోతూ.

"ఏమిట్రా, ఏమిటి? ఏమైంది" ఉలిక్కిపడి లేచి కూర్చుంది తల్లి గుండెలు దడదడ లాడుతుంటే.

అప్పటికే తల్లి ఒళ్లో జేరిపోయాడు. ఉద్వేగాన్ని అణుచుకుంటూ "నాకు... ఉద్యోగం వచ్చిందమ్మా!" అన్నాడు.

కళ్లక్రింద ఉన్న వల్లని చారలమీదుగా జలజలా రాలిపడ్డాయి కన్నీళ్లు. కొడుకు తల నిమురుతూ కొంతసేపు ఉండిపోయింది. తరువాత నీరసంగా నవ్వుతూ అంది.

## దగాపడ్డ తమ్ముళ్ళు

"పిచ్చి వెధవా! ఎందుకంత కంగారు? ముందువెళ్లి అన్నం తిను."

* *

హుషారుగా ఈలవేస్తూ త నుంచే దూసుకుపోతున్న ముర పుచ్చుకుని నిలవేశాడు నరహరి.

"ఓ సారీ గురూ! చూళ్లేదు" అన్న మురళి

'కళ్లు నెత్తికెక్కాయేంరా నీకు? నాలుగు రోజులు నించి వత్తా , పైగా ఎదురుగుండా వస్తూ కూడా..."

"సారీ అన్నానుగా. వదిలేయ్‌రా! ఇంటి దగ్గర్నుంచేనా?"

"ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి నుంచి — రెన్యువల్‌కి వెళ్లాను." అన్నాడు నరహరి.

"ఇంక మనం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజికి రెన్యువల్స్‌కి ఓ నమస్కారం పెట్టి వదిలేశాం" అన్నాడు మురళి గర్వంగా.

"అదేమిట్రోయ్! అప్పుడే సిల్వర్ జూబిలీ అయిపోయిందా నీకు?" సిల్వర్ జూబిలీ అంటే పాతికేళ్లు దాటాయని అర్థం. నిరుద్యోగుల్లో పాతికేళ్లు దాటినవాళ్లు జీవచ్ఛవాల క్రిందే లెక్క.

"నోర్మూయ్యిరా శకునపక్షి! ఇంకా అర్థమై చావలేదా!" విసుగ్గా అన్నాడు. నాకు జాబ్ దొరికింది భాయ్, హైదరాబాద్‌లో. నిన్ననే వచ్చింది లెటర్." జేబులోంచి లెటర్ తీసి చూపించాడు.

లెటర్ చదివి "కంగ్రాట్స్ గురూ!" అన్నాడు నరహరి. కంఠంలో మార్పు వచ్చింది.

మురళి అదేం గమనించకుండా చెప్పుకుపోతున్నాడు.

"నిక్ ఆఫ్‌ది మూమెంట్‌లో వచ్చిందిరా హరీ! ఈ నెల చివర్లో మనకి సిల్వర్ జూబిలీ అయిపోతుంది. తర్వాత ఏముంది? గోవిందార్పణం" అన్నాడు చేతులు పైకెత్తి .

డు జాయిన్ అవ్వాలి?" అడిగాడు లోపల ఏదో అసంతృప్తి. దానికి అసూయ.

కా తెలీదు. డబ్బు చూసుకుని వారం ల్లో హైదరాబాద్ వెడతాను కనుక్కోవటానికి. అన్నట్టు, మీ ఫాదర్‌కి చెప్పి హైదరాబాద్‌కి బెర్త్ రిజర్వ్‌చేయించి పెట్టు గురూ!" అన్నాడు దర్పంగా. నరహరి తండ్రి రైల్వేలో పని చేస్తున్నాడు.

"ఈ మాత్రం దానికి రాత్రి ప్రయాణం ఎందుకు? గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లు" లోపల ఏడుస్తూనే సలహా ఇచ్చాడు నరహరి.

"గుడ్ అయిడియా" ఉత్సాహంగా అన్నాడు మురళి.

"నేనింతవరకు ఎక్కలేదు కూడా. ఈసారి తప్పకుండా గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లోనే వెడతాను."

* * *

రాజధాని నగరంలో, పదవి అనే బాతు పెట్టిన బంగారు గుడ్డులా మెరిసి పోతున్న బంగళాలోని ఎయిర్ కండిషన్ ఆఫీసు గదిలో తెల్లని పాలనురగలాంటి ఖద్దరు లాల్చీ తొడుక్కుని, నాలుగు వేళ్లకీ పచ్చల పగడాల వుంగరాల్తో, గరవారే చేపల వలలోని నైలాన్ దారాల్లా, నరాలు పైకి తేలి వున్న హస్తం ఒకటి ఫోన్ రిసీవర్‌ని విలాసంగా పైకెత్తింది.

"హలో! ఎవరు మాట్లాడేది!"

"సెక్రటరియా!" (స్వగతం) వీడెవరో

## కో కొల్లలుగా నోట్లు

నవంబరు ముప్పయ్యో తేదీ నాటికి మన భారత దేశంలో 6010 కోట్ల రూపాయలు మన మధ్య, మన చేతుల్లోను తిరుగుతున్నాయట. అన్నా అన్నికోట్ల రూపాయలు చెలామణిలో వున్నట్టన్న మాట.

## పూసల్లో విషం

మనదేశంనుంచి తెప్పించుకుని అమ్ముతున్న పూసల నెక్లెసులు ప్రమాదకరమైనవనీ, అమ్మినవి తిరిగి వాపసు తీసేసుకోవాలి బాబురో యని విన్సియా పోలీస్‌కు చెందిన డేటన్ హడ్సన్ కార్పొరేషన్ అనే వో వ్యాపార సంస్థ ప్రకటించిందట. ఆ పూసల నెక్లెసులలోని ఎర్ర పూసలు నమిలితే చనిపోతారని, అవి విషంగా పని చేస్తాయని కన్స్యూమర్ ఎఫెయిర్స్ డైరెక్టరన్నారట. అసలు మెళ్లో వేసుకోవాల్సిన పూసలని నమలమన్నదెవరు! శివు సంతతివాడే అందానికో తాచుపామును మెళ్లో వేసుక్కూచున్నాడు గానీ, దాన్ని ముద్దెట్టుకోడం గానీ, చప్పరించడం గానీ చేశాడా !! ఇంతకి ఆ ఎర్ర పూసలు విషపూరితమని అవి కొనడానికి వచ్చిన వో భారతీయుడే అన్నాడట.

## విమానాన్ని విసిరికొట్టిన గాలి

లండన్‌లో జంఝామారుతం కన్నా ఎక్కువ గాలి పుట్టి లండన్ హిత్రో విమానాశ్రయంలో నిలబడి వున్న 150 టన్నుల బరువున్న బోయింగ్ 707 విమానాన్ని గాలిలోకి లేపి విస్సిరి కొట్టిందట. అంత ఆ బోయింగ్ పులోమని తూలి కొంచెందూరములో వున్న జంబో జెట్ వీూద పడిందట. రెండూ ఖాళీ విమానాలే అవడం వల్ల ప్రాణహాని లేక పోయినా, రెండు విమానాలూ బాగా దెబ్బతిన్నాయట. తినవూ!

# పత్రికా డైరీ

## గంజాయి మహత్తు

గంజాయి పీలుస్తే స్తనములు పెద్ద వయ్యే ప్రమాదం వుందని, మగవారు గంజాయిని అధికంగా పీల్చడం వల్ల స్త్రీల స్తనాలలా వారికి కూడా పెరగడం జరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూలుకు చెందిన డాక్టరు అభిప్రాయపడ్డారట. అయితే గంజాయి ఎక్కువగా పీల్చిన వారికందరికి యిలా జరగదని కొందరికే అవుతుందనీ కూడా వారన్నారట. అంతే గాక, స్తనాలు పెరగాలని కోర్కెలున్న స్త్రీలు పీలుస్తే ఆ కోర్కె నెరవేరచ్చని కూ ప్రాయపడ్డారట. ఒరెరే గంజాయిలో మహత్తు!! కావాల్సిన వారు పీలుస్తే

## పళ్ల ఎగుమతి ఎక్కువే!

మన దేశం "పళ్లను" చాలా ఎక్కువగా లకు ఎగుమతి చేస్తున్నదట. ఆ ఎగుమతి యీ ఏడు యింకా పెరిగి పోయిందట . 1972—1973 లో 729.7 యను రూపాయల విలువ చేసే అన్ని రకాల ఫలాలూ ఎగుమతి చేస్తే 1973—1974 లో 749 మిలియను రూపాయల కిమ్మత్తు చేసే ఫలాల నెగుమతి చేసిందట. ఏటిలో 633 మిలియను రూపాయలు విలువ చేసే జీడి గింజలే వున్నాయట.

## పిల్లల్ని తాకట్టెట్టమా!

కర్ణాటక రాష్ట్రానికి చెందిన పంజాహల్లికి చెందిన వో అరవైయ్యేళ్ల బిడ్డాచెట్టి అనే ఆయనతన యిద్దరు కొడుకులనూ తాకట్టు పెట్టిమూడు వేల రూపాయలు ఒకాయన వద్ద అప్పు తీసుకున్నాడట. ఇది జరిగి ఏడేళ్ళయిందట. ఇంకాఅప్పెప్పుడు తీరుస్తానో, పిల్లలనెప్పుడు తెచ్చుకుంటానో తెలియదన్నాడటాయన నిట్టూరుస్తూ. పిల్లల కిప్పుడు పధ్నాలుగు, పదమూడేళ్ళ వయస్సుట. యాభైయేళ్ళ మహమ్మద్ యూసప్ అనే ఒకతనుతన యిద్దరి కొడుకులను కుదువ పెట్టి వోమూడొందల రూపాయలొకాయన వద్ద అప్పు తెచ్చుకున్నాడట— ది నెసెసిటి ష్వేవ్డ్ టు హియర్ దీస్ఇన్సిడెంట్స్. . . అదేం లేదం టూరా! చెప్పలేం!

## ...లిపోయే యిళ్లల్లో కాపురాలు

...లో ప్రతి నలుగురిలో ఒకడు పూరి ... నివసిస్తున్నాడని భోపాలు "టవున్ ... శాఖ అన్నదట. భోపాలులో వున్న 3.85 ...లో 75 వేల మంది పాకలలో వున్నా ... వేల మంది ఏదో "నావ్‌కేవాస్తే"గా ...ళ్లలో వున్నారని ఆ శాఖ నివేదించిందట. అక్కడ యిళ్లలో నూటికి 70 అయినా యివాళో రేపో కూలిపోయేవిగానే వున్నాయట. ●

---

కొత్త వెధవలా వున్నాడు "నేను, మంత్రి ...ని మాట్లాడుతున్నాను. మీ బాస్‌ని ...య్."

... ...

ఆ! ఏమిటి విశేషాలు?"

... ... ...

"మొన్ననే లండన్ నుంచి తిరిగి వచ్చాను. మీకు తెలుసుకదా! ఆ మధ్య తరుచు తల నెప్పి వస్తుండేది. ఇక లాభం లేదని వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకుని వచ్చాను. ఇప్పుడు కులాసాగానే వున్నాను"

... ... ...

"అ, ఏం లేదు. మొన్నటి స్టైనోస్ సెలక్షన్స్ విషయంలో ఏం చేశారో తెలుసుకుందామని."

... ... ...

"పానెల్ రెడీయా? వాటీజ్ దిస్ ? నేను లండన్ నించి తిరిగి వచ్చేదాకా ముట్టుకో వద్దని చెప్పాను. ఇంతలో ఏమైంది ?"

## దగాపడ్డ తమ్ముళ్ళు

"అయితే పాలల్‌లో యిరికించండి. నేవ్స్ పంపిస్తాను."

... ... ...

"డోంటాక్ రబ్బిష్. పోస్ట్లు లేకపోతే పానెల్ కాన్సిల్ చేసి మళ్లీ ఫ్రెష్‌గా తయారు చెయ్యండి. నేను మాటిచ్చానిక్కడ."

... ... ...

"ఈసారి ఒళ్లు దగ్గర పెట్టుకుని తయారు చెయ్యండి పానెల్. తెలిసిందా ?"

* * *

వరుడిచెయ్యి పట్టుకుని అగ్నిహోత్రం చుట్టూ తిరుగుతున్న వసుధనిచూసి నిస్తేజంగా నవ్వుకున్నాడు-దూరంగా నిలబడి చూస్తున్న రాజారావు. పొగని అటూ ఇటూ చెదరగొట్టి, ఎర్రగా ఉన్న వసుధ కళ్లలోకి ప్రేమగా చూశాడు పెళ్లికొడుకు.

* * *

టిష్ట దిగి ఇంట్లోకి వచ్చి, తండ్రిని,అన్నని చూసిబావురుమని ఏడ్చింది సత్యవతి. చెల్లెలికి ముఖం చూపించలేక, చెప్పులు వేసుకుని బైటికి వెళ్లిపోయాడు శ్రీనివాస్.

* * *

శానిటోరియంలో చేర్పించే స్తోమత లేక నరకయాతన అనుభవిస్తూ, క్షణ క్షణానికీ మృత్యువుకి చేరువవుతున్న తల్లిని చూడలేక పిచ్చిగా రోడ్లమీద తిరుగుతున్నాడు పరశురాం.

* * *

ప్లాట్‌ఫారం వదిలి పరుగు నందుకున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ పది నిముషాలైనా కాకముందే ఆగిపోయి భయంకరంగా కూత వేసింది. దూరంగా ఉన్న జనం ట్రెయిన్ కేసి పరిగెత్తి వస్తున్నారు. అప్పటికే ప్రయాణీకుల్లో కొందరు దిగారు- ఎందుకు ట్రెయిన్ ఆగిందో తెలుసుకుందామని.

అందరి ముఖాల్లో భయం. గగుర్పాటు. పోలీసులు వచ్చి చక్రాలక్రింద తుత్తునియలైన మురళి శరీరాన్ని బయటికిలాగి, గుడ్డ కప్పారు. ●